# మీ గృహమెక్కడ ఉన్నది?

# WHERE IS YOUR HOME ?

మనము ఈ లోకములో నివసించుటకు, ఒక స్థలమును ఏర్పాటుచేసుకొని యున్నాము. ఆ స్థలము ఇల్లు లేక గృహము అని పిలువబడుచున్నది. అది చిన్న పూరిగుడిసె యైనను, పెద్ద భవనమైనను దానిని మనము ప్రేమింతుము. మనము అనేకపనులమీద ఇతర స్థలములకు వెళ్లుదుము. ప్రపంచమంతా తిరిగినను తిరిగి మన స్వంత ఇంటికి చేరుకొని ఆనందింతుము. మన ఇంటికంటె, మంచి అనుకూలమైన, అందమైన, సదుపాయమైన మరొక యింటికి వెళ్ళుట మనకు తటస్థించినను, మన స్వంత ఇంటిని ప్రేమించినంతగా దానిని ప్రేమించలేము. మన ఇంటికి మనము ఎంతదూరములో నున్నను, అది మనలను ఆహ్వానించుచూ, ఆకర్షించుచునే ఉండును. కాని మనము యింతగా ప్రేమించుచున్న ఈ ఇల్లు మనకు శాశ్వత మైనది కాదు. ఈ లోకము గాని, అందలి మరి ఏదైనను మనకు శాశ్వతముకాదు. మనకు శాశ్వతమైన లోకము, స్థలము, గృహము మరొకచోట ఉన్నది. ఆస్థలము మనమీ లోకమును చాలించిన తరువాత ప్రత్యక్ష మగును. అచ్చట మోక్షము, నరకము అను రెండు భాగములుండును. మానవులందరు ఈ రెండు స్థలములలో ఏదో ఒక చోటికి వెళ్ళి యుగయుగములు నివశింపవలసి యున్నది. మనము శాశ్వతమైన స్థలమును, గృహమును, మోక్షరాజ్యములో మనము ఈ లోకములో నుండగా సిద్ధపర్చుకొనవలసి యున్నది.



# మనము ఈ లోకములో పరదేశులము.

దేవుని పరిశుద్ధ గ్రంథమగు బైబిలు నందు మానవులమైన మనము ఈ లోకములో పరదేశులమును యాత్రికులమునై యున్నామని వ్రాయబడి యున్నది. (1 పేతురు 2 : 11; హెబ్రీ 11 : 13) మనమీ లోకము ఎంతసంపాదించినను, ఏమి సంపాదించినను, మనతో రానేరావు. ఎంతో ధనము వ్యయపరచి, బలమైన పునాదులువేసి కట్టిన గృహములను మనము విడిచిపోవలసిన దిన మొకటున్నది. ఈ లోకములో మనము కట్టుచున్న గృహము లొకప్పుడు శిథిలమగును, తీవ్రమైన తుపానుకు గురియై నాశనము కావచ్చును. కాని శాశ్వతమైన, నశించని గృహము మనకొకటి ఉన్నది. ఒక దినమున మన మీలోకమును విడిచి, యుగయుగములు జీవించవలసిన మన స్వంత ఇంటికి పోవలసి యున్నది. అచ్చట మన ఆత్మలు మన సృష్టికర్తయైన దేవుని సన్నిధిలో నిత్యము ఉండును. అట్టిస్థలమునకు వెళ్ళుటకు మనము ఏమిచేయవలయును?

మన మీలోకమును విడచి మరొక లోకమునకు పోవలసియున్నదనియు, అచ్చట మోక్షము, నరకము అను స్థలము లున్నవనియు గ్రహించితిమి. అయితే మనము ఏస్థలమునకు పోవుటకు అర్హులమో మనమే తలంచవలసి యున్నది. మోక్షరాజ్యము దైవసంబంధ మైనదై ఆనందకర మైనదై యున్నది. పాప జీవితము విషయమై మారుమనస్సు నొంది, ప్రతి పాపమును విడచి, పాపుల రక్షణార్థము నరావతారియైన యేసుక్రీస్తు ప్రభువును నమ్మి ఆయనను తమ రక్షకునిగా అంగీకరించి; ఆయన అడుగు జాడలలో జీవించిన వారందరూ మోక్షరాజ్యములో స్థలము కలి యుందురు. వారు పరలోక పట్టణములో గృహము కల్గియుందురు. పాపమును ప్రేమించి, రక్షకుడైన క్రీస్తును విసర్జించినవారు దయ్యములకొరకు సిద్ధపర్చబడిన, అగ్నిగంధకములుగల మహాగుండమగు; నరకమను భయంకరమైన, వేదనతో కూడిన స్థలమునకు వెళ్ళుదురు. అచ్చట క్రూర మృగము అబద్ధ ప్రవక్తయు, దయ్యములు, అగ్నిలో కాలుచూ వేదన పడుచుం దురు. పరలోకమందలి జీవగ్రంథ మందు పేర్లు వ్రాయబడని ప్రతివారు ఈ అగ్నిగుండములో పడద్రోయబడుదురు. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును. అందుండువారు దిక్కుమాలిన వారై, నిస్సహాయులై నిరంతరము, అగ్నిలో కాలుచుందురు. ఈ స్థలము జారత్వము చేయువారికి అపవిత్రులకు, కామాతురులకు విగ్రహారాధికులకు, మాంత్రికులకు, ద్వేషముగలవారికి, అసూయపరులకు, అబద్ధికులకు, త్రాగుబోతులకు, దొంగలకు, మోసగాండ్రకు, అవినీతిపరులకు, నర హంతకులకు, కలహబుద్ధికలవారికి, సోమరులకు, గర్విష్ఠులకు, లోకాశలకు లోనైన వారికి, క్రూరులకు, దురాశపరులకు, ధనాపేక్ష గలవారికి, నియమమై యున్నది. ఇట్టి వారు భయంకర అగ్నిగుండమును తప్పించుకొనజాలరు.

యేసు ప్రభువు మానవాళిని ఈ భయంకర నరకము నుండి తప్పించుటకు, ఈ లోకమున అవతరించి, మానవ పాపప్రాయశ్చిత్తార్థమై తన రక్తమును శిలువలో కార్చియున్నాడు. ఆయన బలియాగము ద్వారా మానవ పాపములకు ప్రాయశ్చిత్తము లభించినది. ఎవరు తమ పాపములను ఒప్పుకొని, విడచి, క్రీస్తుప్రభువును నమ్ముకొందురో, అట్టివారికి పాప క్షమాపణ లభించును. వారి పాపము లన్నియు క్రీస్తు రక్తముద్వారా కడిగివేయ బడును. క్రీస్తు అను వెలుగు

వారి హృదయములో ప్రవేశించగానే, పాపపు చీకటి అంతరించును. నూతన మనస్సు వచ్చును. అట్టివారికి మోక్షరాజ్యములో ఆనందకరమైన గృహము లభించును. నిర్లక్ష్యము చేసిన నిత్యశిక్ష అనుభవించవలసి వచ్చును. “మోసపోకుడి దేవుడు వెక్కిరించబడడు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును” గలతీ 6 : 7; మానవుడు తన స్వకీయ జీవితములో విత్తిన పాపపు శరీరాశలకు, నరకము అను పంట పండును.

మన ఎదుట మోక్షమను గృహము నరకమను గృహము ఉన్నవి. ఒకటి శాశ్వత ఆనందకరమైనది. రెండవది శాశ్వత వేదనతో కూడినది. నీ గృహ మెచ్చట ఉన్నది?

పాపము చేయుచూ పాపమునే ప్రేమించి, పాపముతోనే మరణించిన వారికి నిత్యనరకము ప్రాప్తించును. నరకమును తప్పించుకొనుటకు మోక్షమును సాధించుటకు అనేకులు ప్రయాస పడుచుందురు. దానధర్మములు, సత్కార్యములు చేయుటవల్లను, దైవపూజలు, జపతపములు చేయుటవల్ల మాత్రమే మానవుడు మోక్షమును సాధించలేడు. ఎన్ని మంచికార్యములు చేసినను, తన హృదయమందలి భయంకరమైన పాపపు శక్తినుండి విడుదల పొందని యెడల ప్రయోజనము లేనేలేదు. మంచికార్యములు చేయుచూ, పాపమును విడువకున్నచో నరకము నుండి విడుదల లభించదు. కొందరు యౌవనకాలమంతయూ అసహ్యకరమైన పాపజీవితమును జీవించి లేలోలేని స్థితిలో పడియున్నపుడు దేవుడా! మోక్షమా! అని విలపింతురు. దేవుని కృపగల హస్తములు పాపులైన మానవుల తట్టు నిరంతరము చాపబడి యున్నవి, సమయముండగానే, దేవుడు మనలను వెదకు దినములయందే మనము మన సృష్టికర్తకు లోబడి, పాపమును విసర్జించి మోక్షమందు స్థలమును సంపాదించుకొనవలసి యున్నది.

ఒక దిన మున్నది. ఆ దినమున మానవులందరు క్రీస్తు న్యాయపీఠము ఎదుట నిలిచి వారి వారి క్రియల చొప్పున తీర్పు పొందవలసి యున్నది. ఆ తీర్పులో మన గృహమెచ్చట ఉన్నదో తేలిపోవును. “మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమించబడెను. ఆ తరువాత తీర్పు జరుగును” హెబ్రీ 9 : 27. ఆ తీర్పులో మనము న్యాయాధిపతియగు క్రీస్తు చేత “శపింపబడిన వారలారా! నన్ను విడచి, అపవాదికిని, వాని దూతలకును సిద్ధపర్చబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి” (మత్తయి 25 : 51) అని గద్దించబడవలసి యుండకుండా ముందుగానే జాగ్రత్త పడుదము.

మోక్షములో మనకు గృహము క్రీస్తుద్వారా లభించును. ఆ స్థలము ఎంతో ఆనందకరమైనది. అచ్చట “రాత్రి యిక నెన్నడు ఉండదు. దీపకాంతి యైనను, సూర్యకాంతి యైనను, వారి కక్కర లేదు. దేవుడైన ప్రభువే వారిమీద ప్రకాశించును. వారు యుగ యుగములు రాజ్యము చేయుదురు” ప్రకటన 22 : 5 “మరణము యిక ఉండదు. దుఃఖమైనను, ఏడ్పైనను, వేదన యైనను ఇక ఉండదు” ప్రకటన 21 : 4. “ఆ పట్టణపు ప్రాకారము సూర్యకాంతములతో కట్టబడెను. పట్టణము స్వచ్ఛమగు, స్ఫటికముతో సమానమై శుద్ధ సువర్ణముగా ఉన్నది” ప్రకటన 21 : 18. గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథ మందు వ్రాయబడిన వారే దానిలో ప్రవేశింతురు” ప్రకటన 21 ; 27.

ప్రియస్నేహితుడా! నీవు ఇట్టి ఆశ్చర్యకరమైనఇంటిని డబ్బుతో కొనలేవు. నీస్వప్రయత్నములవల్ల ఆఇంటిలో ప్రవేశించలేవు. ఆస్థలమునకు ఒకమార్గమున్నది. ఆమార్గము క్రీస్తే. యేసు-నేనే మార్గమును సత్యమును. జీవమునై యున్నానని చెప్పుచున్నాడు. ఆయన ద్వారానే తప్ప మరిఏవిధముగాను ఆస్థలమునకు చేరలేము (యోహాను 14 : 16) "యేసు ఈలాగు చెప్పుచున్నాడు" పునరుద్ధానమును జీవమును నేనే. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి నాయందు విశ్వాసముంచుప్రతివాడు ఎన్నటికిని చనిపోడు'' యోహాను 11: 25, 26; "నాతండ్రిఇంట అనేకనివాసములుగలవు......మీకు స్థలము సిద్ధ పరచివెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల, నేనుండుస్థలములో మీరునుఉండులాగున మరలా వచ్చి నాయొద్దనుండుటకుమిమ్మునుతీసుకొనిపోవుదును యోహాను 14 : 2, 3.

క్రీస్తును అంగీకరించి పాపప్రాయశ్చిత్తమునొంది మార్పుచెందిన మానవుడు ఈ ఇంటిలోనికి పంపబడును అతడు దేవదూతలచేత తీసుకొనిపోబడి. పరలోకపట్టణపు ద్వారములగుండా దేవుని సన్నిధికి కొనపోబడును అచ్చట వానికి ఆశీర్వాద కరమైన ఆహ్వానము లభించును. తప్పిపోయిన కుమారుడు తండ్రియొద్దకు తిరిగివచ్చి తనపాపములు ఒప్పుకొనినపుడు అతనికి క్షమాపణ దొరికినది (లూకా 15 : 19)

ప్రియస్నేహితుడా : సంతోషకరమైన గృహమునుకోరుచున్నావా ? ఇప్పుడే విన్ను నీవు క్రీస్తుకుసమర్పించుకొనుము. దేవునిసన్నిధిలో మోకరించి, పశ్చాత్తాపహృదయముతో, దుఃఖముతో నీపాపములు ఒప్పుకొని. వాటిని విడచి పెట్టుము. అప్పుడు క్రీస్తురక్తము నీసమస్తపాపములుకడిగివేయును. నూతనమార్గములో ముందుకుసాగినీగృహమునుచేరుకొను. సాతానుకును దాని అపవిత్రకార్యములకును విముఖుడవై క్రీస్తుతో ముందుకుసాగి ముమ్మా నీయిల్లు పరలోకములో ఉన్నది.

**M.R. Gschwend**

---

If you have found salvation in Christ, or have been otherwise blessed through our Gospel literature, please let us know. We would like to thank God with you, and remember you further in our prayers. **Our Heart of Man Book can now be downloaded in 480 different languages onto cell phones, tablets, etc from our website www.angp-hb.co.za.**

For **free** Gospel literature, books and tracts in over 540 languages, write to:

**E-MAIL: info@angp.co.za**
**ALL NATIONS GOSPEL PUBLISHERS**
**P.O. Box 2191, PRETORIA, 0001, R.S.A.**
(A Gospel Literature Mission financed by donations)
(Reg. No. 1961/001798/08)